



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 149 | గురువారం 5 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 149 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 5 THURSDAY february 2026 PAGES : 8 Rs :2-00




## ఈసారి బడ్జెట్‌లో 5 పథకాలపై ఫోకస్-ప్రత్యేక నిధులు..!

అమరావతి: ఏపీలో ఈ ఏడాది బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 14న బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఇందులో ప్రాధాన్యత ఇవ్వాల్సిన అంశాలపై కసరత్తు జరుపుతోంది. ఇందులో భాగంగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వివిధ శాఖల మంత్రులతో వరుసగా భేటీలు అవుతున్నారు. ఆయాశాఖల్లో ఉన్న అవసరాల్ని తెలుసుకుంటున్నారు. అందుకు అనుగుణంగా బడ్జెట్ కూర్పు చేయబోతున్నారు.అయితే ఈసారి బడ్జెట్ లో ఐదు ముఖ్యమైన పథకాలపై ఫోకస్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందులో ఇప్పటికే అమలు చేస్తున్న తల్లికి వందనం, దీపం 2.0, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాలు ఉన్నాయి. వీటిని గతేడాది విజయవంతంగా లబ్ధిదారులకు అందించిన ప్రభుత్వం.. ఈసారి కూడా పక్కా కేటాయింపులతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని నిర్ణయించింది. వీటితో పాటు ఇతర పథకాలకూ నిధుల కేటాయింపు ఉంటుంది.మరోవైపు రాష్ట్రంలో కీలకమైన పోలవరం, రాజధాని అమరావతి పనులకు కూడా బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో నీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయించాలని కూడా భావిస్తోంది. వీటితో పాటు పారిశ్రామిక రంగానికి కూడా బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వబోతున్నారు. ఇక రోడ్లు, లాజిస్టిక్స్, హార్టికల్చర్, జల్ జీవన్ మిషన్ వంటి అవసరాల కోసం కూడా తగినన్ని నిధులు ఇచ్చేలా ఆర్థికమంత్రికి చంద్రబాబు ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. దీంతో బడ్జెట్ లో వీటన్నింటికీ నిధుల కేటాయింపులు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్



హైదరాబాద్,: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. సంజయ్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, ఆయన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే పరిగణిస్తున్నామని స్పీకర్ తీర్పు ఇచ్చారు. దీనికి సంబంధించిన గెజిట్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. సంజయ్‌పై అనర్హత కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇక, పార్టీ ఫిరాయిపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. సంజయ్ సహా ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్ల విచారణను ఫిబ్రవరి 19కి వాయిదా వేశారు. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యేకు కూడా క్లిన్ చిట్ ఇచ్చేశారు స్పీకర్. స్పీకర్ ఇచ్చిన తీర్పుపై జగిత్యాల ఎమ్మెల్యే స్పందిస్తూ... ' నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే. బీఆర్ఎస్ పార్టీలోనే గెలిచా. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చా. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ బిల్లులు ప్రవేశపెట్టి, విప్ జారీ చేస్తే నేను మద్దతు ఇస్తా. నేనెప్పుడూ బీఆర్ఎస్ పార్టీని, అధిష్టానాన్ని విమర్శించలేదు. స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం నాకు దూరంగా ఉంది. నాది ఎలక్షన్ కోసం కాదు.. అభివృద్ధి కోసం ఆరాటం. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా' అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. నా జీతం నుంచి నెలకు రూ. 5 వేలు బీఆర్ఎస్ పార్టీకి కట్ అవుతున్నాయి. నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యానించారు. కడియం నీతులు చెప్పడం ఆపు. నువ్వు కాంగ్రెస్‌లో చేరావని స్పీకర్ ముందు అంగీకరించు. ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాలయాపన చేసి అనర్హత నుంచి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఆధారాలు లేవని ఎనిమిది మందికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చారు' అని వివేకానంద తెలిపారు.



## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

### సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్: అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం

### ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం: మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ పక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులకు బూస్ట్: ప్రచారం చేయనున్న పవన్ కళ్యాణ్



హైదరాబాద్,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 7,8 తేదీల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. మంగళవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు రామచందర్‌రావు.. పవన్ కల్యాణ్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ ఎన్నికలు సహా పలు కీలక అంశాలపై ముగ్గురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ తరఫున ప్రచారంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి, రామచందర్ రావు.. పవన్‌ను కోరారు. ఇందుకు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని రామచందర్ రావు స్వయంగా వెల్లడించారు. మంగళవారం ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి పవన్ కల్యాణ్ గారిని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలతో సహా ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా, అర్థవంతమైన చర్చలు జరిపాము. పవన్ కల్యాణ్ గారు భారతీయ జనతా పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి అంగీకరించారు' అని తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత 13న ఫలితాలను వెల్లడించనున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 ప్రకారం ఈ ఎన్నికల పక్రియ కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ, జనసేన స్నేహపూర్వక పోటీ అంటూ ఈ మేరకు జనసేన పార్టీ ట్వీట్ చేసింది.

## ముగ్గురు మంత్రులకు ప్రతిష్టాత్మకం ఖమ్మం

- ప్రచారంలో ముందున్న మంత్రి పొంగులేటి
- విభేదాలు రాకుండా జాగ్రత్త పడ్డ అమాత్యులు



ఖమ్మం: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ముగ్గరు మంత్రులకు ప్రతిష్టాత్మకంగా మారాయి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మలలు తమ ప్రాంతాల్లో పట్టుకోసం యత్నిస్తున్నారు. మంత్రి పొంగులేటి ప్రచారం ముందున్నారు. మున్సిపల్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. నామినేషన్ల ఉప సంహరణ పక్రియ ముగియడంతో పోటీలో ఉండే అభ్యర్థుల లెక్క తేలింది. చివరి రోజు ఆయా పార్టీలు తమ క్యాండేట్లకు బీ ఫామ్స్ అందజేయగా, టికెట్ ఆశించి భంగపడిన పలువురు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. మిగిలిన వారు రెబల్స్ గా మారి బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలకు ఆయా పార్టీల గుర్తులు ఇవ్వగా, ఇండిపెండెంట్లకు ఆఫీసర్లు గుర్తులు కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇక రాఝకీయాలు వేడెక్కాయి. మంత్రి పొంగులేటి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచార ఉధృతి పెంచారు. ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో ఒక్క చోట మాత్రమే వార్డు కౌన్సిలర్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఏదులాపురం 15వ వార్డులో సీపీఎం, బీజేపీ అభ్యర్థులు తమ నామినేషన్లను విత్ డ్రా చేసుకోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి తమ్మినేని మంగతాయి ఒక్కరే పోటీలో నిలిచారు. దీంతో ఆమె ఎన్నిక ఏకగ్రీవం అయింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, ఇల్లెందు, అశ్వారావు పేట మున్సిపాలిటీల్లో విత్ డ్రాల అనంతరం 106 డివిజన్లు, వార్డులకు 540 మంది బరిలో నిలిచారు. జిల్లాలోని మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు, ఏదులాపురం

**మున్సిపాలిటీల్లో ఎన్నికలు**

జరుగుతున్నాయి. మొత్తం 117 వార్డులకు 922 నామినేషన్లు దాఖలయ్యాయి. స్క్రూట్నీ తర్వాత 787 నామినేషన్లు చెల్లుబాటు అవుతాయని గుర్తించారు. మధిరలో 22 వార్డులకు 165 దాఖలు కాగా, గడువు ముగిసేసరికి 95 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. 70 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి 19 , బీఆర్ఎస్ తరపున17 , సీపీఎం 3, సీపీఐ 1, జనసేన 5, బీజేపీ 19, స్వతంత్ర అభ్యర్థులు ఆరుగురు పోటీలో ఉన్నారు. కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డులకు మొత్తం 130 మంది నామినేషన్ దాఖలు చేశారు. 58 మంది ఉపసంహరణ చేసుకోగా, 72 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో బీఆర్ఎస్ నుంచి 20 మంది, కాంగ్రెస్ నుంచి 20, బీజేపీ 16, బీఎస్పీ 3, ఇండిపెండెంట్లు 13 మంది పోటీ చేస్తున్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డుల్లో 202 నామినేషన్లు వచ్చాయి. వాటిలో 15వ వార్డు ఎన్నిక ఏకగ్రీవం కాగా, మిగిలిన 31 వార్డుల్లో 108 మంది పోటీలో నిలిచారు.కాంగ్రెస్? తరపున 30 మంది, బీఆర్ఎస్? 23, సీపీఎం 7, బీజేపీ 24, సీపీఐ 11 వార్డుల్లో పోటీలో అభ్యర్థులను నిలిపాయి. 13 మంది ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్నారు. సత్తుపల్లిలో 23 వార్డుల్లో స్క్రూట్నీ తర్వాత 124 మంది పోటీలో నిలిచారు. వీరిలో 83 మంది బరిలో ఉండగా, 41 మంది విత్ డ్రా చేసుకున్నారు. కాంగ్రెస్ నుంచి 23, బీఆర్ఎస్ 22, బీజేపీ 22,

జనసేన 4, సీపీఐ 2, సీపీఎం నుంచి ఒక్కరు, ఇండిపెండెంట్లు 9 మంది పోటీలో నిలిచారు. వైరా మున్సిపాలిటీలో 20 వార్డుల్లో మొత్తం 155 మంది నామినేషన్లు వేశారు. వీటిలో 75 మంది విత్ డ్రా చేసుకోగా, 80 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఇక్కడ కాంగ్రెస్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గాలు వేర్వేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు భట్టి వర్గంలో 12 మందికి బీ ఫామ్స్ దక్కగా, మంత్రి పొంగులేటి వర్గంలో ఐదుగురికి, ఎంపీ రేణుకాచౌదరి వర్గంలో ఒకరికి బీఫామ్ ఇచ్చారు. ఒక వార్డులో సీపీఐ అభ్యర్థికి, మరొక వార్డులో సీపీఎం అభ్యర్థికి మద్దతిస్తూ కాంగ్రెస్ తరపున నామినేషన్లు వేయలేదు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, ఇల్లెందు, అశ్వారావు పేట మున్సిపాలిటీల్లో విత్ డ్రాల అనంతరం 540 మంది బరిలో నిలిచారు. వీరికి ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్?లో 60 డివిజన్లకు 354 మంది పోటీలో ఉన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో 22 వార్డులకు 78 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# వెంకటేశ్వర స్వామివారి ప్రతిష్టను బజారున పెట్టిన కూటమి నాయకులు

## - ఈ చర్య అత్యంత దుర్మాగం - వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ దామరాజు క్రాంతికుమార్



రాయల్ జర్నలిజం (ఒంగోలు ), ఫిబ్రవరి 04:
తమ స్వార్ధ రాజకీయాల కోసం తిరుమల వెంకటేశ్వర స్వామివారి ప్రతిష్టను బజారున పెట్టడం అత్యంత దుర్మాగమైన చర్య అని ఒంగోలుకు చెందిన వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ, మాజీ ప్రకాశం జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దామరాజు క్రాంతికుమార్ బుధవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుండి హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని తన స్వార్ధ రాజకీయ ప్రయోజనల కోసం దేవుని ప్రసాదంలో కల్తీ జరిగిందని ఎటువంటి ఆధారాలు లేకుండా, వైసీపీ పార్టీపైన, నాయకులపైన ఆరోపణలు చేయటం రాజకీయంగా లబ్ది పొందాలని చూడటం అత్యంత దుర్మార్గమని, వెంకటేశ్వర స్వామిని తన స్వార్ధ రాజకీయాలకు వాడుకోవాలని చూడడం అత్యంత దుర్మార్గం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వెంకన్న భక్తుల మనోభావాలు తీశారు, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తమ స్వార్ధ రాజకీయాలకోసం వెంకటేశ్వర స్వామి మీద చేస్తున్న ఈ దుర్మార్గమైన అబద్దాపు ప్రచారాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుండి ఏ రోజుకూడా చంద్రబాబుకు నిజం మాట్లాడటం అలవాటు లేదు, రాష్ట్ర ప్రజల్ని తన పచ్చ మీడియా ద్వారా వైసీపీ పార్టీ మీద విష ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టించడం అలవాటుగా పెట్టుకున్నాడు, ముఖ్యంగా జగన్ మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో బ్రాహ్మణ సామాజిక వర్గానికి 4 ఎమ్మెల్యే సీట్లు, కార్పొరేషన్ పదవులు ఇవ్వటం జరిగింది. కాని నేడు రాష్ట్రంలోని బ్రాహ్మణ సామజిక వర్గానికి ఒక్క ఈమెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సీటు గాని ఇవ్వకుండా ఆ సామాజిక వర్గాన్ని వాడుకొని ఓట్లు వేయించుకొని ఈ రోజున అధికారాన్ని అనుభవిస్తూ తన స్వార్ధ రాజకీయాలను నడుపుతున్నాడు. చంద్రబాబు తోడుగా ఎటువంటి రాజకీయ అనుభవం లేని పవన్ కళ్యాణ్ రోజుకో సనాతన వేషం వేస్తూ రాష్ట్ర ప్రజల్ని పిచ్చోళ్లుగా భావిస్తూ పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాడు. చంద్రబాబు ఆరోపణలు చేసిన కల్తీ లడ్డుకేసులో సిట్టు దర్యాప్తులో, సుప్రీంకోర్టు తీర్పులో లడ్డులో ఎటువంటి కల్తీ జరగలేదని తీర్పు రావటంతో రాష్ట్ర ప్రజల ముందు కూటమి నాయకులు దోషులుగా నిలబడ్డారు. ఈ రోజున బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని చులకనగా చూస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు రేపటి ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పటానికి బ్రాహ్మణ సామాజిక వర్గం, వెంటటేశ్వర స్వామి భక్తులు కూటమికి దిమ్మ తిరిగే తీర్పు ఇవ్వటం ఖాయం. సుప్రీం కోర్టు తీర్పు, సిబిఐ దర్యాప్తులో వచ్చిన తీర్పు దిక్కరిస్తూ కూటమి నాయకులు లడ్డులో కల్తీ జరిగిందని ఫ్లెక్సీ బోర్డులు పెట్టడం కోర్టు దిక్కారం కిందకు వస్తుంది. కనుక కూటమి నాయకులు బుద్ది తెచ్చుకొని తాము చేసిన తప్పుడు ప్రచారంకి చెంపలేసుకుని స్వామివారిని క్షమించమని కోరడం మరలా ఇటువంటి ప్రచారం చేయమని వేడుకుంటే మంచిదని క్రాంతి కుమార్ సూచించారు.

# స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చు




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 04:
క్యాన్సర్ ఒక ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ వ్యాధి రాకముందే స్క్రీనింగ్ పరీక్షల ద్వారా నివారించవచ్చని పందిళ్ళపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్. జయకుమార్ తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా పందిళ్ళపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పందిళ్లపల్లి జడ్పీ హైస్కూలులో బుధవారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జయకుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ ఒక ప్రమాదకరమైన వ్యాధి అని, వ్యాధి రాకముందే స్క్రీనింగ్ ద్వారా దీనిని నివారించవచ్చని తెలిపారు. రొమ్ము క్యాన్సర్ కోసం మహిళలు ప్రతి 1 సంవత్సరానికి మామోగ్రఫీ తీసుకోవాలి. గర్భాశయ క్యాన్సర్ కోసం భారతదేశంలో ప్రధానంగా సంభవించే క్యాన్సర్లను పరీక్షించడానికి 21 సంవత్సరాలు పైబడిన మహిళలు ప్రతి 3 సంవత్సరాలకు క్రమం తప్పకుండా పాప్ స్మెర్ తీసుకోవాలి. ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధిని అడ్డుకోవడం అసాధ్యమేమి కాదని, మంచి జీవన విధానం, ఆహారంతో క్యాన్సర్ దరిచేరకుండా చూసుకోవచ్చన్నారు. 18 సం.లు దాటిన ప్రతి పౌరునికి ఇంటి వద్దనే ఉచితంగా రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, సమగ్ర ఆరోగ్య సర్వేపరీక్షలు చేయబడునని, ఆరోగ్య కార్యకర్తకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని కోరారు. ఆరోగ్య సమస్యలను నివారించడానికి విద్యార్థులు ప్రతిరోజూ క్రీడలు ఆడాలని లేదా కనీసం ప్రతి రోజూ కొంత సమయం వ్యాయామం చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఎస్ కె. మున్ని, ఆశా కార్యకర్తలు, హెచ్‌ఎం దీప్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెయింటాన్స్ కాలేజీలో ముగిసిన పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ పోటీలు: యూనివర్శిటీ టీం ప్రకటన




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 04:
స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో జె.యన్.టి.యు కె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ (పురుషులు, స్త్రీలు), బెస్ట్ ఫిజిక్ (మెన్) టోర్నమెంట్, యూనివర్సిటి టీం సెలక్షన్స్ మంగళవారంతో విజయవంతంగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు మాట్లాడుతూ శారీరిక ఆరోగ్యమునకు కృషి చేసినట్లైతే మానసిక ఆరోగ్యము ధృడముగా ఉంటుందని తెలిపారు. ఈ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్‌కు జె.యన్.టి.యు కాకినాడ పరిధిలోని 25 కళాశాలలలో చదువుతున్న 175 విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న విద్యార్థులకు వసతి, బోజనము ఏర్పాట్లు చేసినట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు, జె.యన్.టి.యు కె స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్ అన్నం శ్రీనివాసరావు తెలిపారు. జె.యన్.టి.యు కె స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధి డా. శ్యాంకుమార్ పరిశీలకులుగా విచ్చేసినట్లు తెలిపారు. ఈ సందర్భముగా వివిధ కెటగిరిలలో గెలుపొందిన అభ్యర్ధుల వివరాలను, జె.యన్.టి.యు కె కాకినాడ యూనివర్సిటి టీం సెలక్షన్స్‌ను ప్రిన్సిపాల్ బుధవారం ప్రకటించారు. మహిళల 57 కెజిల విభాగములో యం. కావ్య, పేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఒంగోలు, 69 కెజిల విభాగములో యం. తెజశ్విని, ఆర్.వి. ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, చేబ్రోలు, 84 కెజిల విభాగములో పి, వందన, యస్.వి,ఇ,సి ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్, భీమవరం, బి. శృజన, ఐడియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, యునివర్సిటి టీం కింద ఎంపికైనట్లు తెలిపారు. పురుషుల 83 కెజిల విభాగములో పి. వివేక్, డా. ఆర్ అండ్ డి. ఆర్.హెచ్.యస్ మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజి, కంచికచర్ల, పి. భార్గవ రామ్, ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్, చింతలపూడి యునివర్సిటి టీం కింద ఎంపికైనట్లు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమములో అక్రిడిటేషన్స్ డైరక్టర్ డా. సి. సుబ్బారావు, అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్ వనమా దోర నాగ సాయినాద్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పర్యాటక రంగ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 04: స్వదేశీ దర్శన్ పర్యాటకం అభివృద్ధితో స్వర్ణ బాపట్లగా రూపుదిద్దుకోనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్వదేశీ దర్శన్ పర్యాటక రంగం అభివృద్ధిపై అనుబంధ శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి హైబ్రిడ్ మోడ్ లో ఆయన సమావేశం నిర్వహించారు.పర్యాటక రంగం అభివృద్ధి పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులు, గుత్తేదారులను కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక రంగం ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో వినియోగంలో తెస్తే బాపట్ల అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. సూర్యలంక వద్ద ఏర్పాటు చేస్తున్న స్వదేశీ దర్శన్ అభివృద్ధి పనులు వేగం పుంజుకోవాలన్నారు. హౌస్ బోట్ నిర్మాణం త్వరగా పూర్తి చేస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. అభివృద్ధి పనులలో జాప్యం ఉండరాదన్నారు. అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లాకు వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా అభివృద్ధికి నా వంతుగా ఏం పని చేస్తున్నానని అధికారులు పునరాలోచించుకోవాలన్నారు. నాణ్యతతో పనులు జరగాలని, అధికారులంతా సమన్వయంతో విధులు నిర్వహిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణం పది నెలల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆక్వా పార్కు ద్వారా పర్యాటక ప్రాంత మరింత ఉపందుకుంటుందన్నారు. గుత్తేదారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. జిల్లా అభివృద్ధికి ఈ ప్రాంతం కీలకం కానుందన్నారు. పనుల పురోగతిపై క్షుణ్ణంగా ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ డిడి గాలి దేముడు, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, అనుబంధ శాఖల అధికారులు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 04:
మాఘమాస బహుళ ద్వాదశి పర్వదినం సందర్భంగా ఈనెల 14న వేటపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామివారి దేవస్థానం నందు సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి వ్రతములు జరుపుతున్నట్లు ఆలయ అర్చకులు హనుమాచార్యులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయంలో శనివారం ఉదయం 10 గంటలకు సత్యనారాయణ స్వామివారి వ్రతములు ప్రారంభమవుతాయని, పాల్గొనే దంపతులకు పూజా సామాగ్రి దేవస్థానం తరుపున అందజేయడం జరుగుతుందని, 11వ తారీకు లోపల పేరు నమోదు చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు, పేరు నమోదుకు అమరా సునీత 8919187548, నూకల సీతామహాలక్ష్మి 7032795024 ఫోన్ నంబర్లకు తెలియజేయాలని ఆయన కోరారు.

# పలు కార్యక్రమాలకు వాకర్స్ అసోసియేషన్ విరాళం




రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 04:
చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలకు విరాళాలు అందజేశారు. మేడూరి శ్రీనివాసరావు ఆర్ధిక సహకారంతో రాధాక్రిష్ణ మందిరంలో పేదలకు అన్నదానం చేయుటకు రూ. 1,000, గో సంరక్షణ సమితికి రూ. 1,000, శ్రీకృష్ణ గోశాలకి రూ. 1,000, శ్రీ రుద్రయాగంకు రూ. 1,000 మొత్తం రూ. నాలుగు వేలు గ్రౌండ్ నందు నిర్వాహకులకు బుధవారం నగదు అందించారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, ప్రభాకర్, సుబ్బారావు, తుకారాం, నరసింహరావు, శ్రీనివాసరావు, వీరాంజనేయులు, దరియ సాహెబ్, నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, రమేష్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకులు యర్రాకుల శ్రీనివాసరావుకి నివాళులు



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 04:
చీరాల మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు యర్రాకుల శ్రీనివాసరావుకి చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ నివాలులర్పించారు. యర్రాకుల శ్రీనివాసరావు మరణ వార్త తెలుసుకుని మహేంద్రనాథ్ మండలంలోని బోయినవారిపాలెంలో గల ఆయన నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మహేంద్రనాథ్ మాట్లాడుతూ యర్రాకుల శ్రీనివాసరావు అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, నిరంతరం ప్రజల కోసం శ్రమించిన ఒక గొప్ప నాయకుడిని కోల్పోయామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పాలేటి రామారావు, మాజీ జడ్పీటీసీ గుద్దంటి చంద్రమౌళి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కరణం బలరాం



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 04:
ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు నల్లబోతుల మోహన్ కుమార్ ధర్మా, రేఖ దంపతుల కుమార్తె సిరివెన్నెల, సుదర్శన్‌ల వివాహ వేడుక చీరాలలో బుధవారం జరుగగా కార్యక్రమానికి ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు, చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, మాజీ పార్లమెంట్ సభ్యులు చిమటా సాంబు, చీరాల మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, రాష్ట్ర చేనేత జన సమాఖ్య వ్యవస్థాపకులు మాచర్ల మోహనరావు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలే లేని పాపాల నెయ్యి

- దొంగే... దొంగ అన్నట్లు ప్రవర్తిస్తున్న వైసీపీ నాయకులు
- బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ



**రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 04:**గత వైసిపి ప్రభుత్వ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానానికి అసలు నెయ్యే కాని దానిని నీ పేరట సరఫరా చేసి హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా చేశారని, అసలు పాలే లేని రసాయనాలతో కలిపిన నెయ్యిని తయారుచేసి లడ్డులో కలిపారని బాపట్ల జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ చెప్పారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ అసలు దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నట్లు వైసిపి వారి తీరు అలా ఉందన్నారు. తిరుమల లడ్డు ప్రసాదం కోసం వైసిపి హయాంలో నెయ్యి సరఫరా కాంట్రాక్టర్ తో చేతులు కలిపి అవినీతికి పాల్పడ్డారన్నారు. అసలు ఆవు పాలు కానీ డైలీ వ్యాపార రంగం గానీ లేని కంపెనీలకు ఆవు నెయ్యి సరఫరా కాంట్రాక్టు కట్టబెట్టారన్నారు. ఆ సంస్థలకు కనీసం పాలు సేకరించే వ్యాపారం కూడా లేదని ఆరోపించారు. ఇందుకోసం నిబంధనలను అడ్డంగా తుంగలో తొక్కి పడేసారన్నారు. ఆవు పాలు పెరుగు వెన్న లేకుండానే అరవై లక్షల కిలోల నెయ్యి ఏ విధంగా సరఫరా చేశారని ప్రశ్నించారు? మోనో గ్లిజరైట్స్, లాక్టిక్ యాసిడ్, బీటా కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్, పామాయిల్ లాంటివి ఆ సింథటిక్ నెయ్యిని తయారు చేశారని సీట్ చెప్పిందన్నారు. జంతువు కొవ్వులతో తయారైన రసాయనాలు లడ్డులో కలిసాయి అన్నారు. కల్తీ నెయ్యి విషయాన్నీ ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లిన జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయటం అర్ధరహితం అని పేర్కొన్నారు. వైసిపి గత ఐదేళ్ల పాలనలో 60 లక్షల కీలల కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని సీట్ వెల్లడం జరిగిందన్నారు. వైసిపి పాలనలో సకల శాఖామంత్రిగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి ఇప్పుడు కల్తీ సహజమే అని మాట్లాడటం ప్రజల మీద, చట్టం మీద, ధర్మం మీద కనీసం గౌరవం, బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారు అని ఎద్దేవా చేశారు. పాలు లేవు, వెన్న లేదు అయినా నెయ్యి ఎలా తయారు అయిందో! అది మాత్రం తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న మేధావికే తెలుసని ఆయన చెప్పారు.

# ప్రపంచ స్థాయి పోటీల్లో నేషనల్ స్పేస్ సొసైటీ ప్రాజెక్టుకు ద్వితీయ స్థానం

## బాపట్ల నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 04:నేషనల్ స్పేస్ సొసైటీ ప్రాజెక్టులో బాపట్ల నారాయణ స్కూల్ విద్యార్థులు ఘనవిజయం సాధించారు. నేషనల్ స్పేస్ సొసైటీ ప్రాజెక్టులో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో 35 దేశాలు రూపొందించిన 7000 ప్రాజెక్ట్ లలో ప్రపంచ స్థాయిలో బాపట్ల నారాయణ విద్యార్థులు ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం జరిగిందని బుధవారం ప్రిన్సిపల్ భాగ్యరాణి పత్రిక సమావేశంలో తెలిపారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు చరణ్, శివ సాయి, రిషికేష్ శశిధర్, గౌతం నందన్, కలిసి సెలెస్టియల్ హార్వెస్ట్ ప్రాజెక్టు తయారుచేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఏజీఎం వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రామకృష్ణ శర్మ, ప్రిన్సిపాల్ భాగ్యరాణి, కోఆర్డినేటర్ తిరుమలరావు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల్లో ప్రాజెక్టుల్లో మన స్కూలు విద్యార్థులు సైన్సుల్లో సాధించిన విజయాన్ని అభినందిస్తూ ఇలా బాపట్ల నారాయణ విద్యాసంస్థల్లో ఇది రెండోసారి ఈ ఘనవిజయం సాధించి ముందంజలో ఉందని తెలియజేశారు. అలాగే విద్యార్థులను తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం వెంకటేశ్వర్లు ఆర్ఐ రామకృష్ణ శర్మ,ప్రిన్సిపాల్ భాగ్య రాణి, కోఆర్డినేటర్ తిరుమలరావు, అకాడమీ డీన్ రవీంద్రబాబు, బయాలజీ టీచర్ కీర్తి సంతోష్, ఎన్ ఎస్ ఎస్ ఇంచార్జ్ గోపి, టెన్త్ ఇంచార్జ్ సాంబశివరావు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు డ్రెస్ కోడ్ పాటించాలి



రాయల్ జర్నలిజం (పర్చూరు), ఫిబ్రవరి 04: మండలంలోని ఆటో డ్రైవర్లందరూ డ్రెస్ కోడ్ పాటించాలని ఎస్ఐ పి గోపి ఆదేశించారు. బుధవారం పర్చూరు స్టేషన్ పరిధిలోని ఇంకొల్లు రోడ్ లో గల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్ ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అందరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని చెప్పారు. అలాగే వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను తమ వద్దే ఉంచుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో ఇతర వాహనాలకు ఇబ్బంది కలగకుండా ఎటువంటి ఆటోలు మిలపకూడదని ఆదేశించారు. ఆటో సామర్థ్యానికి మించి ప్యాసింజర్ ను ఎక్కించుకోవద్దని సూచించారు. రోడ్లపై వేగ నియంత్రణ పాడించాలని పేర్కొన్నా రు. పోలీసువారి హెచ్చరికలు పాటించాలని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించని ఆటోలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# "ఒక కుటుంబం ఒక వ్యవస్థాపకుడు"



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 4 : ఈరోజు ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్, మెప్మా ఆధ్వర్యంలో""ఒక కుటుంబం ఒక వ్యవస్థాపకుడు" కార్యక్రమంలో భాగంగా నూతనంగా లైవ్‌లీహుడ్ యూనిట్ -- "వి ధాత్రి ఫుడ్ కోర్ట్" ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యూనిట్‌ను సాయి ఎస్హెచ్‌జిసంఘానికి చెందిన సింగిరెడ్డి షణ్ముఖ బ్యాంకు లింకేజి ఋణం పొందిన అనంతరం ఫుడ్ కోర్ట్ వ్యాపారాన్ని ప్రారంభించారు. ఈ ఫుడ్ కోర్ట్ యూనిట్‌ను ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా ఆనంద్ సత్యపాల్ ప్రారంభించారు. ఈ ఫుడ్ కోర్ట్‌లో టిఫిన్స్, వెజ్ రోల్స్, షవార్మా, మోమోస్, చపాతీ, పరోటా తదితర ఆహార పదార్థాలు అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ సత్యపాల్ గారు, సిఎంఎం డి. సంతోష్ కుమార్ , సిఓలు, ఆర్పీలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షల సామాగ్రి అందజేత



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 04: విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన పరీక్షల సామాగ్రిని స్థానిక ఏపీ మోడల్ స్కూల్ లో బుధవారం ప్రిన్సిపాల్ ఆంజనేయులు పర్యవేక్షణలో ఎస్.ఎం. సి. చైర్మన్ దగ్గుబాటి రాంబాబు ఆధ్వర్యంలో "కృతి ఫౌండేషన్"వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఆకురాతి వెంకట అశ్విని చేతుల మీదుగా 220 మంది విద్యార్థులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యే భవిష్యత్తుకు పునాది అని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి కూడా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబరచేందుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పదవ తరగతి, ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని,విద్యార్థుల ప్రతిభ పురస్కారాలు అందచేస్తామని "కృతి ఫౌండేషన్"వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఆకురాతి వెంకట అశ్విని తెలిపారు. ఇలాంటి విద్యా సహాయక కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆకురాతి వెంకట అశ్వని, స్టేట్ కో-ఆర్డినేటర్ ఉడత చంద్రశేఖర్ ,కరేదు కో-ఆర్డినేటర్ బొమ్మిరెడ్డి యశ్వంత్ ,చీరాల వాలంటీర్ పుష్ప సాయి అధ్యాపక,అద్యపకేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి నవ సమాజాన్ని నిర్మించండి



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 04: ప్రమాద రహిత సమాజ స్థాపన కోసం లక్ష్మి కారుణ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఇటీవల పెరిగిన రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆటో అనౌన్స్మెంట్ కార్యక్రమాన్ని పట్టణ సీఐ రాంబాబు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ, ఇటీవల పెరిగిన రోడ్డు ప్రమాదాలలో చాలామంది హెల్మెట్లు లేకపోవడం వలన ప్రాణాలు పోగొట్టుకున్నారు. అటువంటి ప్రమాదాలను నివారించాలని సంకల్పంతో చల్ల వెంకటేష్ తన చేతనైన విధానంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆటో అనౌన్స్మెంట్, ప్రమాద ఘటనల ప్రాంతాలు, వాహన చోదకులు హెల్మెట్లు, సీటు బెల్టు లు పెట్టుకోవాలని అనేక అంశాలతో కూడిన ఫ్లెక్సీలను ఆటోకు చుట్టుప్రక్కల అంటించి పురవీధులలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. అలాగే వాహనాన్ని నడిపే వారు కూడా రవాణా శాఖ సూచనలను తూచా తప్పక పాటించాల్సినదిగా పట్టణ సిఐ ఆర్ రాంబాబు కోరారు. రవాణా శాఖ సూచనలు సలహాలను పాటించినట్లయితే ప్రమాద ఘటనలలో మరణాల సంఖ్యను తగ్గించవచ్చునని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు బాధ్యత వహించి ప్రమాద ఘటనలకు తావివ్వకుండా ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలని పేర్కొన్నారు. సమాజం పట్ల బాధ్యత కలిగి సేవా దృక్పథంతో చల్లా వెంకటేష్ సేవ తాత్పర్యాన్ని సిఐ కొనియాడారు. అలాగే చల్లా వెంకటేష్ మాట్లాడుతూ, చాలా కాలం నుండి రోడ్డు ప్రమాదాలు జరిగిన విషయం లో గాయాలపాలైన వారిని హాస్పిటల్ కి చేర్చి ప్రాణాలను కాపాడమని తెలిపారు. ఇటీవల విలేకరి ప్రశాంత్ ప్రమాద ఘటన లో మరణం ను చూచి చలించిపోయానన్నారు. ఇటువంటి ప్రమాదాలు ముమ్మందు జరగకుండా పోలీస్ వారు చేస్తున్న హెచ్చరికలను ప్రజలలోకి తీసుకు వెళితే కొద్ది మంది అయినా ప్రాణాలను కాపాడిన వారము అవుతామని ఈ ప్రచారం ద్వారా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఈ వాహనము పట్టణంలోని 34 వార్డులలో పది రోజులు పాటు ప్రచారం నిర్వహించడం జరుగుతుందని లక్ష్మి కారుణ్య చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ చల్లా వెంకటేష్ వెల్లడించారు. వాహనాన్ని సిఐ రాంబాబు ప్రారంభించి చల్లా వెంకటేష్ ను అభినందించారు. కార్యక్రమంలో బుర్ర ఆంజనేయులు, పాస్టర్ గుమ్మడి బాలయ్య, పాస్టర్ మల్లెల సుధాకర్, సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం హైవేపైకి పెద్ద పులి.. అక్కడ స్కూళ్లకు సెలవులు!




అమరావతి :రాజమహేంద్రవరంవాసుల్ని పెద్దపులి టెన్షన్ పెడుతోంది. తాజాగా పులి నగర శివారులోని హైవేపై కనిపించింది. కొంతమంది వీడియో తీయగా వైరల్ అవుతోంది. పులి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వైపుగా వెళ్లినట్లు చెబుతున్నారు. అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షస్తున్నారు. స్థానికుల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.. పులి జాడను గుర్తించి పట్టుకునే పనిలో ఉన్నారు. పుణె నుంచి నిపుణుల్ని పిలిపిస్తున్నట్లు తెలుస్తోంది. ముందస్తు జాగ్రత్తగా అక్కడ స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. తూర్పుగోదావరి జిల్లా జనాల్ని పెద్దపులి వణికిస్తోంది. రాజమహేంద్రవరం శివారు ప్రాంతంలో పులి సంచారం కలకలం రేపుతోంది. తాజాగా పెద్దపులి కెమెరాల్లో చిక్కింది.. మంగళవారం రాత్రి పులిని స్థానికులు గుర్తించారు. నేషనల్ హైవే పక్కన ఎస్‌వీపీసీ ఫంక్షన్ హాల్ దగ్గర పులి కనిపించింది అంటున్నారు. ఆ తర్వాత ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వైపు వెళ్లిందంటున్నారు. కొందరు పెద్దపులి వీడియో తీశామని చెబుతుండగా.. సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షిస్న?న్నారు. పుణె నుంచి నిపుణుల్ని రాజమహేంద్రవరం రప్పిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పులి సంచరించినట్లు చెబుతున్న ప్రాంతంలో విశాఖపట్నం-విజయవాడ నేషనల్ హైవే పక్కన ఉంది. దీంతో స్థానికులు ఆందోళనలో ఉన్నారు.. ముందస్తు జాగ్రత్తగా స్థానికుల్ని అలర్ట్ చేశారు. ఆ దగ్గరలో ఓ కొబ్బరి తోట కూడా ఉంది.. అక్కడ ఓ కుటుంబం ఉంటోంది.. వారితో అధికారులు, పోలీసులు మాట్లాడారు. ఇంట్లో నుంచి బయటకు రావొద్దని వారికి సూచించారు. పెద్దపులి సంచారంతో రాజమహేం ద్రవరం శివారు ప్రాంతంలో ఉంటున్న జనాలు భయందోళనలో ఉన్నారు. మరోవైపు పెద్దపులి సంచారంతో రాజమహేంద్రవరంలో కొన్ని స్కూల్స్‌కు సెలవులు ప్రకటించినట్లు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అటవీశాఖ అధికారులు పులి జాడను కనిపెట్టి బంధించే పనిలో ఉన్నారు.గత నెల 20వ తేదీన పెద్దపులి ఏలూరు జిల్లా కొయ్యలగూడెం ప్రాంతంలో కనిపించిందని ప్రచారం జరిగింది. ఆ తర్వాత 31వ తేదీన పులి గోదావరిని దాటి సీతానగరంవైపు వచ్చిందన్నారు. ఈ నెల 1న సీతానగరం మండలంలోని తొర్రేడులో రెండు ఆవులు, దూడపై దాడి చేసి చంపేయడం కలకలం రేపింది. ఈ నెల 2న రాజమహేంద్రవరం రూరల్ ప్రాంతంలో పులి పాదముద్రల్ని గుర్తించారు.. దీంతో పులి సంచారం నిజమేనని తేలింది. ఈ నెల 3న ఉదయం గాడాల ప్రాంతంలో పులి జాడను కనిపెట్టారు. మంగళవారం రాత్రి సమయంలో పెద్దపులి ఆటోనగర్ మీదుగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర కొబ్బరి తోటలోకి వెళ్లిందని చెబుతున్నారు.

# దేవరపల్లి రహదారి అభివృద్ధికి రూ.1.76 కోట్ల నిధులు



రాయల్ జర్నలిజం (పర్చూరు) పిబ్రవరి 04 : నియోజకవర్గంలోని దేవరపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.76 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ పీఆర్ జీవో ఆర్టి నెంబర్--64ను విడుదల చేసింది. ఏళ్ల తరబడి అధ్వాన్న స్థితిలో ఉన్న రహదారి అభివృద్ధికి నిధులు కేటాయించడంతో గ్రామ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ఏపీ గ్రామీణ రహదారుల బలోపేత ప్రాజెక్ట్ (ఎపిఆర్ఆర్ఎస్ పి) ఫేజ్--× కింద దేవరపల్లి రహదారిని బలోపేతం చేయనున్నారు. పీఆర్ఆర్ గ్రాంట్ ద్వారా 26 జిల్లాల్లో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో, ఆ జాబితాలో దేవరపల్లి రహదారికి చోటు లభించింది. దేవరపల్లి రహదారి దెబ్బతిన్న స్థితిలో ఉండటంతో రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. సంబంధిత శాఖలతో జరిగిన సంప్రదింపుల అనంతరం నిధుల మంజూరుకు అనుమతి లభించింది.

రహదారి పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ప్రజాప్రతినిధులు సూచించినట్లు సమాచారం. రహదారి అభివృద్ధి పూర్తయితే గ్రామానికి రవాణా సౌకర్యం మెరుగవుతుందని, వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు సులభమవుతుందని, విద్యార్థుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయని గ్రామస్తులు తెలిపారు.

# తెలంగాణలో కొత్తగా 13 బస్‌స్టేషన్లు, 2 డిపోలు.. ఈ ప్రాంతాల్లోనే ఏర్పాటు, చురుగ్గా పనులు

హైదరాబాద్: తెలంగాణలో కొత్తగా బస్ డిపోలు, స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. మట్నత్తం 13 బస్ స్టేషన్లు, పెద్దపల్లి, ఏటూరు నాగరంలో 2 డిపోల నిర్మాణ పనులు ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నాయి. త్వరలోనే ఇవి అందుబాటులోకి వస్తాయని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఇవి అందుబాటులోకి వస్తే ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు లభించనున్నాయి.తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లక ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. దీంతో సర్కార్ కొత్త బస్సులను కొనుగోలు చేసింది. ఈవీ బస్సులను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. దానికి తోడు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 13 ఆధునిక బస్‌స్టేషన్ల నిర్మాణానికి సిద్ధమైంది. వీటిలో ఐదు బస్ స్టేషన్ల పనులు ఇప్పటికే మొదలయ్యాయి. అలాగే మరో రెండు బస్ డిపోలను కూడా అత్యాధునికంగా నిర్మిస్తోంది.ఇందులో జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో కొత్త బస్ డిపో ఏర్పాటు చేస్తున్నారు. రూ.11.01 కోట్లతో ఈ డిపో రూపుదిద్దుకుంటుండగా.. ఇప్పటికే పనులు మొదలయ్యాయి. ప్రస్తుతం పాత నిర్మాణాల్ని తొలగించి యార్డు లెవెలింగ్ పనులు చేస్తున్నారు. ఇక



ఏటూరునాగారం కొత్త బస్ డిపో పనులు కూడా కీలక దశకు చేరాయి. ఈ ఏడాది అక్టోబరులో దీన్ని ప్రయా ణికులకు అందుబాటులోకి తీసుకురావాలని టీజీఎస్ఆర్టీసీ టార్గెట్‌గా పెట్టుకుంది. ములుగు జిల్లా ఏటూరునాగారంలో మట్నత్తం రూ.5.91 కోట్ల వ్యయంతో 3.79 ఎకరాల్లో ఈ డిపో నిర్మిస్తుండగా.. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి. ఈ డిపో అందుబాటులోకి వస్తే మేడారం, ఏటూరునాగారం, బొగత జలపాతం, తాడ్వాయి, లక్నవరం ప్రాంతాలకు వెళ్లేవారికి బస్సు సదుపాయం ఉంటుంది.ఇక హుజూర్‌నగర్, కోదాడ, రంగారెడ్డి జిల్లాలోని మాడ్గుల , మంథని, ములుగు, కాళేశ్వరం, మధిర, నాగర్‌కర్నూల్, భూపలపల్లి జిల్లా రేగొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్, వేములవాడ, గంగాధరలలో ఆధునిక బస్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతుంది. హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవే మార్గంలో కోదాడ బస్‌స్టేషన్‌ను మట్నత్తం రూ.16.89 కోట్లతో అభివృద్ధి చేయాలని ఆర్టీసీ టార్గెట్‌గా పెట్టుకుంది. వీటితో పాటు మరో 7 బస్‌స్టేషన్ల పనులు ప్రస్తుతం టెండర్ల దశలో ఉన్నాయిని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఈ కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత అన్ని జిల్లా కేంద్రాలకు, పట్టణాలకు బస్సు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

# మిర్చి రైతుకు కాసుల వర్షం.. గత మూడేళ్లలో ఇదే రికార్డు ధర, క్వింటా ఎంతంటే..?



హైదరాబాద్: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో దేశీమిర్చి రికార్డు ధర పలికింది. గత మూడేళ్లలో ఎన్నడూ లేనంతగా క్వింటా మిర్చి రూ.41,200 పలికింది. దీంతో రైతు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మట్నత్తం 6 క్వింటా మిర్చిని ఏపీ నుంచి తీసుకురాగా.. దాదాపు. 2.5 లక్షల ఆదాయం వచ్చింది. ఖర్చులు పోనూ రూ.1.5 లక్షల ఆదాయం మిగులుతుందని రైతు హర్షం వ్యక్తం చేస్తున్నాడు.దేశీమిర్చి పండించిన రైతుకు 'పంట' పండింది. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గత మూడేళ్లలో పలకనంతగా ధర పలికింది. మంగళవారం ఓ రైతు దేశీమిర్చిని మార్కెట్‌కు తీసుకురాగా.. క్వింటా ఏకంగా రూ.41,200 ధర పలికింది. గత మూడేళ్లలో దేశీమిర్చికి ఇదే రికార్డు ధరని మార్కెట్ అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కైర్వాడి గ్రామానికి చెందిన దస్తగిరి అనే రైతు మిర్చి పంట సాగు చేశాడు. ఏపీలో కంటే తెలంగాణలో ధర ఎక్కువగా పలుకుతుందని తెలిసి వరంగల్ ఎనుమాముల మార్కెట్‌కు తీసుకొచ్చాడు.మట్నత్తం 6 క్వింటాళ్ల దేశీమిర్చిని తీసుకురాగా.. దాన్ని కోనుగోలు చేసేందుకు వ్యాపారులు పోటీపడ్డారు. చివరకు ఓ వ్యాపారి క్వింటా రూ.41,200 చొప్పున కొనుగోలు చేశాడు. ఈ మార్కెట్‌లో 2022 అక్టోబరులో ఇదే రకం మిర్చి ఆల్‌టైం రికార్డు ధర పలికింది. అప్పుడు క్వింటా రూ.90 వేల రికార్డు ధర పలికి రైతుకు కాసుల వర్షం కురిపించింది. తర్వాత అంతర్జాతీయంగా దేశీమిర్చికి డిమాండ్ తగ్గిపోయింది. అప్పట్నుంచి క్రమంగా ధరలు తగ్గుతూ వచ్చాయి. తాజాగా.. మరోసారి రికార్డు ధర పలికింది. కాగా, రెండేళ్ల క్రితం దేశీ మిర్చికి జీఐ గుర్తింపు లభించిన సంగతి తెలిసిందే.ఇక యూరియా యాప్ ఐదు జిల్లాల్లో విజయవంతమైందని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని తెలిపారు.నూత్న వ్యవసాయ విధానాలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. రైతులందరూ వాటిని ఆచరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం సెక్రటేరియట్ నుంచి రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రకృతి వ్యవసాయం విస్తరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రైతులందరూ దీనిని అనుసరించాలని సూచించారు.యూరియా యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా ఉండేలా చూస్తున్నామన్నారు. ఇది సులభంగా జరుగుతుండటంతో రైతులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు 5.75 లక్షల మంది రైతులు 20.79 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. తేనెటీగల పెంపకం వంటి విధానాలతో రైతులు అదనపు ఆదాయం పొందుతుండటం నిజంగా అభినందనీయమన్నారు. ఆదర్శ రైతుల సాగు విధానాలు, వారి అనుభవాలు అందరు రైతులకు తెలిసేలా రైతునేస్తం కార్యక్రమంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకుడు గోపి, ఇతర ఉన్నతాధికారులు అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ జాతిపిత అయితే.. నేను కూడా తెలంగాణ జాతిపితనే..

హైదరాబాద్: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ అయితే.. తాను కూడా జాతిపితనే అని పేర్?కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం.. తాను కూడా పోరాటం చేశానని గుర్తు చేశారు. సొంత పార్టీని ఎదిరించి, పదవులను వదులుకున్నట్లు తెలిపారు. అసలైన జాతిపిత అంటే.. తెలంగాణ కోసం అమరులైన వారేనని కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను సిట్ అధికారులు విచారణ చేయడం పట్ల ఆ పార్టీ తీవ్రంగా మండిపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన మహానేతను అవమానిస్తున్నారంటూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గులాబీ శ్రేణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ జాతిపిత అంటూ బీఆర్ఎస్ నేతలు కొనియాడుతుండగా.. కాంగ్రెస్ నేతలు మాత్రం తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలకు తెరతీశారు. కేసీఆర్ జాతిపిత అయితే.. తాను కూడా తెలంగాణ జాతిపితనే అంటూ వ్యాఖ్యానించారు.నల్గొండలో మంగళవారం పర్యటించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులే నిజమైన జాతిపితలు అని కొనియాడారు. సోనియా గాంధీ తెలంగాణ దేవత అని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత అయితే.. తానూ జాతిపితనే అని అన్నారు. తెలంగాణ కోసం తన సొంత పార్టీ కాంగ్రెస్‌ను కూడా ఎదిరించానని చెప్పిన కోమటిరెడ్డి.. తనకు వచ్చిన పదవులకు రాజీనామాలు చేసి సర్వస్వం కోల్పోయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ గానీ.. కోమటిరెడ్డి గానీ ఎన్నటికీ తెలంగాణ జాతిపితలు కాలేరని వ్యాఖ్యానించారు.మరోవైపు.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీకికు ఘోర పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో జరిగిందే మళ్లీ ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ పునరావృతం కాబోతోందని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కనిపించకుండా పోవడం ఖాయమని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని 5 కార్పొరేషన్లు, 90 మున్సిపాలిటీలను తమ పార్టీ కైవసం చేసుకుంటుందని.. నల్లగొండ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# 'నా భార్య చాలా ధైర్యవంతురాలు.. ఇలాంటి పని చేస్తుందనుకోలేదు'



అమరావతి :'నా భార్య చాలా ధైర్యవంతురాలు.. ఎలాంటి కష్టంలోనూ కుంగిపోదు.. ఇంట్లో ఆమె ఏం చెప్పితే అదే.. తనదే ఫైనల్ నిర్ణయం కానీ ఇలా చేస్తుందనుకోలేదు' అంటూ మూడ్రోజుల క్రితం సూసైడ్ చేసుకున్న టెకీ విజయా రెడ్డి భర్త సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. తన పిల్లలు కూడా తల్లి మాట కాదనే వారు కాదని.. వాళ్లు తిరిగొస్తే బాగుండు అంటూ కన్నీరు పెట్టుకున్నారు.మూడ్రోజుల క్రితం చర్లపల్లి-ఘట్‌కేసర్ రైల్వే ట్రాక్‌పై ఉప్పల్ రాఘవేంద్రనగర్ కాలనీకి చెందిన విజయా రెడ్డి తన ఇద్దరు పిల్లలు చేతనా రెడ్డి, విశాల్ రెడ్డితో కలిసి సూసైడ్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపింది. ఇంటర్ చదివే ఇద్దరు పిల్లల్ని ఆత్మహత్యకు ఉసిగొలిపి ప్రాణాలు తీసుకోవటం అందర్నీ కలిచివేస్తోంది. ఉద్యోగరీత్యా భర్త సురేందర్ రెడ్డి దుబాయ్‌లో ఉంటుండగా.. మానసిక కుంగుబాటుకు గురై, ఒంటరిని అయిపోయాననే బాధతో ఆమె ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది.తాజాగా.. భార్య మృతిపై భర్త సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాకు పలు కీలక విషయాలు వెల్లడించారు. అంతా కలలా ఉందని.. భార్య, పిల్లలు సూసైడ్ చేసుకున్నారనే విషయాన్ని తాను నమ్మలేకపోతున్నానని అన్నారు. అందరూ ఒక్కసారిగా లేచి వస్తే బాగుండు అని కంటతడి పెట్టుకున్నారు. తన భార్య చాలా ధైర్యవంతురాలని.. ఇంట్లో ఆమెదే ఫైనల్ నిర్ణయం అని చెప్పారు. తల్లి ఏం చెప్పినా పిల్లలు తుచా తప్పకుండా పాటించేవారని.. పిల్లలకు వాళ్ల అమ్మంటే చెప్పలేనంత ప్రేమ అని అన్నారు.జనవరి29న తనతో విజయా రెడ్డి చివరి ఫోన్‌కాల్ మాట్లాడిందని సురేందర్ రెడ్డి వెల్లడించారు. పిల్లల భవిష్యత్తు గురించే ఇద్దరం చర్చించుకున్నామని వారిని ఐఐటీలో చదివించాలని ప్లాన్ చేసినట్లు తెలిపారు. తమ హెల్త్ గురించి కూడా విజయా రెడ్డి ఎక్కువ కేర్ తీసుకునేది వాపోయారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని పదేపదే చెప్పేదని గుర్తు చేసుకున్నారు. తమ మధ్య కుటుంబ తగాదాలుగానీ, ఆర్థిక ఇబ్బందులు గానీ ఏమాత్రం లేవని అన్నారు. గత14 నెలలుగా తాను దుబాయ్‌లోనే ఉద్యోగం చేస్తున్నానని.. వచ్చే మార్చిలో ఇంటికి వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నట్లు చెప్పారు. అంతలోనే ఊహించని ఘోరం జరిగిపోయిందని కన్నీరు పెట్టుకున్నారు.ఇక రైల్వే పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. విజయా రెడ్డి మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్?లను స్వాధీనం చేసుకున్నారు. డేటా రిపోర్టు మరో రెండు రోజుల్లో వచ్చే ఛాన్స్ ఉందని చెప్పారు. ఆ డేటా విశ్లేషణ వెలుగులోకి వస్తే వాళ్ల సూసైడ్ కేసు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. మొబైల్ ఫోన్‌లోనే అసలు విషయాలు దాగి ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు.

# జనసేన పార్టీ పదవులకు సీనియర్ నేత గుడ్ బై.. పవన్ కళ్యాణ్ ఇబ్బంది పడకూడదనే




అమరావతి : జనసేన పార్టీ బాధ్యతల నుంచి కీలక నేత తప్పుకున్నారు. పవన్ కళ్యాణ్ ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. జనసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ హైకోర్టులో ఓ పిల్ దాఖలు చేశారు. ఆ పిల్‌లో ప్రతిపాదిగా పర్యావరణశాఖ ఉంది.. ఆ శాఖ పవన్ కళ్యాణ్‌కు సంబంధించినది కావడంతో బొలిశెట్టి పార్టీ బాధ్యతల నుంచి తాత్కాలికంగా తప్పుకున్నట్లు తెలిపారు. ఏపీలో జనసేపార్టీ నేత ఓ ముఖ్య నేత బయటకు వచ్చారు. తాను పార్టీ బాధ్యతల నుంచి తాత్కాలికంగా తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. హైకోర్టులో కేసు కారణంగా తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. జనసేన పార్టీ కార్యదర్శి, జల్ బిరదరి జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ తన నిర్ణయాన్ని ఎక్స్ వేదికగా తెలియజేశారు. బొలిశెట్టి ఉత్తరాంధ్ర కాలుష్య సమస్యలపై హైకోర్టులో పిల్ దాఖలు చేశారు.. ఏపీ పర్యావరణశాఖను ప్రతివాదిగా చేర్చారు.. అయితే ఈ శాఖకు పవన్ కళ్యాణ్ మంత్రిగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. హైకోర్టులో దాఖలైన పిల్ విషయంలో తుది తీర్పు వచ్చే వరకు పార్టీ బాధ్యతలకు దూరంగా ఉంటానన్నారు జనసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ.'పర్యావరణ న్యాయం కోసం తన పర్యావర ప్రధాన కార్యదర్శి పదవి నుండి ఇతర అనుబంధ పదవుల నుండి బయటకు వస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో కాలుష్యానికి సంబంధించి దాఖలైన ఒక ప్రధాన పర్యావరణ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (రి×ూ 248/2020)లో నేను పిటిషనర్‌గా ఉన్నాను. ఈ నేపథ్యంలో నేను నైతిక విరామం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వంపై కేసు వేసిన వ్యక్తిగా, అధికార కూటమిలో కీలక నేతగా ఉన్న తన పాత్రల మధ్య ఎటువంటి విభేదాలు రాకుండా చూసుకోవడం అవసరం. ప్రస్తుతం జనసేన పార్టీ ఎన్డీయే (టీణూ) ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉండటం, అలాగే పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పర్యావరణ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తుండటంతో పరస్పర ప్రయోజనాల సంఘర్షణను (జశీఅటశ్రీఱష్ శీట ×త్‌వతీవర్) నివారణ కోసం, స్వచ్ఛమైన నీరు మరియు గాలి కోసం జరుగుతున్న న్యాయ పోరాటం రాజకీయ కారణాల వల్ల ప్రభావితం కాకూడదని నిర్ధారించడం ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది' అని బొలిశెట్టి సత్యనారాయణ ట్వీట్ చేశారు.'ఇకపై పర్యావరణ పరిరక్షణపైనే నా దృష్టి జల్ బిరాదరీ నేషనల్ కన్వీనర్‌గా తన బాధ్యతలకు మరియు మన ముండి - మన నది కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. పార్టీ పదవి నుండి తత్కాలిక విరామం మాత్రమే, రాజీనామా కాదు. జనసేన సిద్ధాంతాలకు ఆయన కట్టుబడి ఉంటారు. న్యాయపరమైన పరిష్కారం లభించిన తర్వాత అధిష్టానం కోరుకుంటే పార్టీ బాధ్యతలు తీసుకొనే అవకాశం ఉంది. జనసేన సిద్ధాంతాల పట్ల నా నిబద్ధత అచంచలం... అయితే, పర్యావరణ న్యాయం విషయంలో ఎటువంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతో, ప్రస్తుత అధికార యంత్రాంగం నుండి స్పష్టమైన దూరం పాటించడం నా నైతిక మరియు ధర్మబద్ధమైన బాధ్యత' అన్నారు సత్యనారాయణ. అయితే బొలిశెట్టి పార్టీకి దూరంగా వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

# టీడీపీ మహిళా ఎమ్మెల్యేకు షాక్.. కేసు నమోదు చేసిన పోలీసులు



అమరావతి : అంబటి నివాసంపై దాడి కేసులో.. గుంటూరు పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవిపై కేసు నమోదైంది. ఆమెతో పాటుగా భర్త భర్త రామచంద్రరావుపై కేసు ఫైల్ చేశారు. మొత్తం 31మందిపై కేసులు నమోదు చేశారు. అంబటి రాంబాబు తరఫున వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఫిర్యాదుతో పట్టాభిపుర పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. అంబటి ఇంట్లో పోలీసులు క్లూస్ కూడా సేకరించారు.ఏపీ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.. తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి ఎపిసోడ్ తర్వాత సీన్ మొత్తం మారిపోయింది. అయితే మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్‌ల ఇళ్లపై దాడి ఘటనల్లో పోలీసులు వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా టీడీపీ ఎమ్మెల్యేపై కేసు నమోదైంది. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి కేసులో గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవిపై కేసు నమోదు చేశారు. ఆమెతో పాటుగా భర్త రామచంద్రరావుపై కూడా కేసు ఫైల్ చేశారు. అంబటి రాంబాబు సంతకంతో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నేతలు పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.గత నెల 31న గుంటూరు సిద్ధార్థనగర్‌లోని అంబటి రాంబాబు ఇంటి దగ్గర టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా వచ్చారని.. అసభ్యకరంగా దూషిస్తూ, ఇంట్లోకి వెళ్లి కార్లు, వస్తువుల్ని ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో పట్టాభిపురం పోలీసులు టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి దంపతులు, మరికొందరు టీడీపీ నేతలతో కలిపి మొత్తం 31మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు అంబటి ఇంటిపై దాడి ఘటనలో కేసు నమోదైన తర్వాత స్థానిక సీఐ ఆధ్వర్యంలో క్లూస్ టీమ్ రంగంలోకి దిగింది.అంబటి రాంబాబు నివాసంతో పాటుగా ఆఫీసులో కొన్ని క్లూస్ సేకరించారు. దాడి సమయంలో ఉపయోగించిన కర్రలతో పాటుగా మరికొన్నిటిని సీజ్ చేసే ప్రయత్నం చేశారు. ఇంతలో వైఎస్సార్‌సీపీ నేతలు పోలీసుల్ని అడ్డుకున్నారు.. వైఎస్ జగన్ బుధవారం అంబటి నివాసానికి వస్తున్నారని.. ఆ తర్వాత వీటిని తీసుకెళ్లాలన్నారు. దీంతో పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అంతకముందు పోలీసులు అంబటి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు పీఏలను ప్రశ్నించి వాంగ్మూలాలు రికార్డు చేశారు. ఇదిలా ఉంటే మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై దాడి కేసులో కూడా టీడీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు చేశారు పోలీసులు. వారిలో కొందరికి స్టేషన్ బయిల్ మంజూరు కావడంతో వెంటనే విడుదలయ్యారు. మొత్తం మీద ఏపీలో వరుస ఘటనలతో రాజకీయాలు వేడెక్కాయి.

ROYAL JOURNALISM

# Modi Mazaka: How He Got Trump To Play That Game?



Emerging victorious in the global trade operations is not an easy thing, but it appears that Indian Prime Minister Narendra Modi has started to master this craft. The fact that he could get United States president of Donald Trump to reduce the tariff in India is a clear indication on the same.During Donald Trump's presidency, the United States followed an aggressive trade policy built around high tariffs. Trump openly projected himself as a hard negotiator and imposed steep import duties on several countries, including India. Certain Indian export segments faced tariff levels going up to 50 percent, creating pressure on businesses and trade volumes.Instead of responding with equal aggression, Prime Minister Narendra Modi adopted a calculated and patient approach. India avoided public trade wars and did not escalate the issue through retaliation headlines.Instead, the government quietly worked on reducing dependency on the US market by expanding trade engagement with Europe and other global partners. This shift gave India stronger bargaining space over time.As global trade equations evolved, tariff pressure on Indian goods gradually softened. Reports indicate that duties which were once extremely high came down closer to the 18 percent range. This reduction was not achieved through confrontation, but through strategic alignment, diversified trade routes, and steady diplomacy.Modi's approach reflected a long term mindset. While Trump focused on immediate pressure tactics, India played the waiting game, strengthening alternatives and letting economic balance do the work. The outcome showed that silent strategy and diversified trade partnerships can sometimes deliver better results than loud trade battles.

# India 0% Tariff on US: What's Really Happening?

United States president, Donald Trump has started a tariff war globally where countries are contemplating imposing tariffs on each other to get their way. But in this context, something significant happened between India and the United States regarding the tariff issue.Last night, it was communicated that Donald Trump has reduced the tariff on India from the existing 25% to 18%. Shortly after, it was officially communicated that the Indian authorities have also reduced the tariff on the United States.The idea of India removing tariffs on trade worth 500 billion dollars needs serious thinking. Right now, India does not supply goods to the US at that scale. Our exports are limited, while what the US is asking for is very large. When one side gives more and the other gains more, the deal becomes unfair. Zero tariffs on such a huge amount can hurt Indian industries badly.Another major concern is oil. If India is asked to stop buying oil from Russia, it creates a problem. Russia sells oil at cheaper rates, which helps India control fuel prices and inflation.US crude oil is more expensive and not always suitable for Indian refineries. Switching completely to US oil would increase costs for India and put pressure on the economy. That loss will directly affect common people.If India agrees to zero tariffs on 500 billion dollars, Indian manufacturers, farmers, and small businesses will struggle to compete with cheaper American imports. This could lead to job losses and long term damage to domestic production. Trade should always be about mutual benefit, not one sided sacrifice.If the US leadership truly values India as a partner, the focus should be on easing restrictions on Indian professionals and students. Relaxing H1B visa rules or making F1 student processes smoother would actually help both countries. Indian talent contributes greatly to the US economy.Pushing India into a deal that causes financial loss makes no sense. Friendship should not mean accepting a bad deal. Any agreement must protect India's interests first, otherwise the country will end up paying a heavy price in the long run.

# Swadesh Darshan Tourism Development to Transform Bapatla: Collector

Royal Journalism (Bapatla), February 04:District Collector Dr. Vinod Kumar V stated that the development of tourism under the Swadesh Darshan scheme would transform Bapatla district into a "Golden Bapatla." He made these remarks while chairing a review meeting on tourism development projects with officials of allied departments on Wednesday. The meeting was conducted in hybrid mode from the District Collectorate.The Collector instructed officials and contractors to expedite the ongoing tourism development works and ensure there were no delays. He said that once the tourism projects are brought into full operation, Bapatla district would witness accelerated development.Referring to the Swadesh Darshan development works being undertaken at Suryalanka, the Collector stressed the need to speed up the progress. He noted that early completion of the houseboat project would significantly increase tourist inflow to the region. He also made it clear that delays in execution of development works would not be tolerated.The Collector informed that there was a possibility of Chief Minister N. Chandrababu Naidu visiting Bapatla district to review the ongoing development works. He urged officials to introspect on their role in the district's development and discharge their responsibilities with commitment. Emphasising quality, he said coordinated efforts by all departments would yield better results.Dr. Vinod Kumar directed that the construction of the Integrated Aqua Park



should be completed within ten months. He observed that the Aqua Park would further enhance the tourism potential of the area. Contractors were advised to work responsibly, as the region plays a crucial role in the overall development of the district.He conducted a detailed review of the progress of the works during the meeting.Officials present included Fisheries Department Deputy Director Gali Demudu, Collectorate AO Mallikarjuna Rao, officials from allied departments, contractors, and others.

# JSP Scandal MLA Appears Before Committee, Case Filed!



Jana Sena Railway Koduru MLA Arava Sreedhar had been in the bad news for the last few days after a horrifying scandal involving him, and a common woman went viral on social media.Now the latest news is that Sreedhar has appeared in front of the Janasena committee that has been formed to investigate this incident, and he clarified on the series of events that had happened. A case has been registered against Railway Koduru MLA Arava Sreedhar in connection with an alleged scandal, drawing significant public attention.Acting on the directions of the National Human Rights Commission, the Kadapa Superintendent of Police filed the FIR under BNS sections 318(2), 318(4), 88, and 351(2) in case number 22/2026. The development has triggered political debate as well as strong reactions from the public. Responding to the controversy, Arava Sreedhar stated that the matter is purely personal and should not be linked to the Jana Sena Party. He urged critics and observers not to drag the party into what he described as his private life.However, the issue has raised a larger question about the line between personal conduct and public responsibility. Critics argue that while private lives are indeed personal, the situation changes once actions enter the public domain, especially when they involve an elected representative. Echoing this sentiment is the famous thought often attributed to poet Sri Sri that private lives remain one's own, but once they become public, society has the right to question them.The controversy now puts the spotlight on political accountability. Many are asking whether a leader can dismiss such allegations as personal while holding public office. If the party and its leadership fail to address the matter, it may influence public trust and voter confidence in future elections.

# What a Visual: CM To Investigate Own Case in Supreme Court!

Generally, we see chief minister approaching lawyers and legal experts to argue their cases in the court of law. But for a change, West Bengal chief minister, Mamata Banerjee is creating history by coming out to argue her own case in this Supreme Court.Tomorrow, February 4, 2026, will be a historic day in India's Supreme Court. For the first time ever, a sitting Chief Minister will argue her own case in the courtroom.West Bengal Chief Minister Mamata Banerjee, aged 71, will personally fight against the Election Commission of India (ECI) and the Special Intensive Revision (SIR) of voter lists. She is doing this as a lawyer to expose what she calls their bad plans.Mamata Banerjee is battling everywhere to protect India's democracy and fair elections. She is not just fighting for herself or her party it's a fight for the whole nation. A strong woman leader like her shows real courage against powerful forces.Mamata Banerjee filed a petition under Article 32 challenging ECI's SIR process for West Bengal's electoral rolls ahead of 2026 Assembly polls. She claims it causes chaos, wrongful voter deletions, and even led to 140 deaths from hardships.She wants the court to cancel ECI orders and use



existing voter lists for elections. The hearing is before CJI Surya Kant's bench in Courtroom 1.It must surely be an extremely interesting visual to see the chief minister are giving her own case and S Supreme Court. But the point that must be noted, here is that Mamata Banerjee herself is a lawyer by profession, and she is no stranger to arguing her cases at the court.

# H1B Effect? Big American Companies Coming To India!

It is already known that the Donald Trump administration in the United States has started to crack down on the H1B work visa permits. This is going to be a major concern for the Indian community who heavily depends on H1B Visa for the working permit in the United States.Tighter H1B visa rules in the United States are slowly pushing large American companies to expand their footprint in India. Over the last year, the visa process has become more complicated, expensive, and unpredictable.Higher sponsorship costs, stricter screening, and longer wait times are making companies think twice before depending on overseas workers. For technology firms that rely on global talent, this uncertainty is turning into a costly challenge.Instead of moving skilled employees to the US, many companies now prefer building strong teams directly in India.The country offers a deep talent pool of engineers, software developers, and AI experts who can deliver world class output without immigration barriers. Cities like Bengaluru, Hyderabad, and Pune already have strong tech ecosystems, making expansion faster and more efficient.This shift is also about speed



and operational stability. Companies can scale teams quickly, reduce regulatory risk, and continue innovation without worrying about visa approvals. India is no longer seen only as a back office destination. It is becoming a primary hub for engineering, research, and product development.A clear example is Alphabet, Google's parent company, which is planning a massive office expansion in Bengaluru that could accommodate thousands of employees. Firms such as Microsoft, Amazon, and Apple are also steadily increasing hiring and investments, signaling a long term strategic shift toward India.

# Dalai Lama Mentioned 169 Times In Epstein Files: What's Up?



One of the biggest spiritual leaders in the world and a communal harmony propagandist Dalai Lama has found himself in a situation now. This is due to the fact that his name has come up a shocking 169 in the recently Declassified Epstein files, allegedly.Recent social media posts and some news articles claimed that newly released emails related to the Jeffrey Epstein case mention the Dalai Lama's name 169 times and suggested he met Epstein in 2012 or was expected at an event with him.These claims pointed to comments by a journalist and to excerpts from email dumps that reportedly included references to the Dalai Lama. The reports also mentioned that followers or associates of the Dalai Lama might have had contact with Epstein or visited his Manhattan gatherings.However a careful look at the available evidence shows that these claims are not verified and are likely exaggerated. There is no official record showing that the Dalai Lama is mentioned 169 times in the Epstein files.The number appears to come from social media posts rather than from an authenticated count of documents. Even if the Dalai Lama's name appears in some material it does not prove he met Epstein or had any relationship with him. Just seeing a name in emails or documents does not show involvement with Epstein's activities.At this time there is no confirmed indication that the Dalai Lama attended events with Epstein or was personally connected to him in any meaningful way.

# It's Official: Pawan Kalyan in Telangana Politics

It is already on that Pawan Kalyan is very successful in Andhra Pradesh politics, and he is currently serving as the deputy chief minister of the state. Now the latest developments are suggesting that Pawan Kalyan could be turning active in Telangana politics as well.Jana Sena Party president and the Deputy Chief Minister of Andhra Pradesh, Pawan Kalyan, will actively participate in campaign programs for the Telangana State Municipal Elections scheduled to be held on the 11th of this month.In a move aimed at strengthening the prospects of the Jana Sena Party and Bharatiya Janata Party alliance, he has decided to campaign in several key areas across Telangana on the 7th and 8th.His campaign tour is expected to bring renewed energy to party workers and supporters while enhancing the alliance's visibility ahead of the elections. Leaders believe that Pawan Kalyan's strong public connect and influential presence will help mobilize voters and create a positive atmosphere for the candidates in the final days leading up to the polls.The Jana Sena Party views these elections as an important opportunity to expand its footprint in Telangana



while working closely with its ally, the BJP. Party members are preparing extensively to ensure that the campaign events draw large crowds and effectively communicate their agenda to the public.The detailed route map and complete schedule for Sri Pawan Kalyan's election campaign will be announced soon, providing clarity on the locations he will visit and the programs he will attend.


# What's Happening? 6 Lakh Jobs Lost In 1 Month!




The kind of problematic situation that is being observed in the global employment sectors has become a topic of discussion already as company are firing employees left right and center. In this context, we are hearing that a total of six lakh jobs were laid off in the opening month of 2026 itself.The year 2026 is turning into a worrying phase for the global job market, as nearly 600000 employees have lost their jobs across multiple industries. Experts believe this wave of layoffs is closely connected to the fast growth of artificial intelligence and automation, which are changing how companies operate.Several large corporations have begun restructuring their workforce to reduce costs and invest more in advanced technologies. Companies are now prioritizing AI driven systems that can handle repetitive and data heavy tasks faster than humans. As a result, many traditional corporate roles are slowly disappearing.Amazon is among the major companies making deep cuts, trimming thousands of positions as it shifts focus toward automation and future technologies. Logistics giant UPS has also reduced staff, pointing to automated processes and changing business demands. Other tech leaders such as Microsoft, Meta, and Intel are reevaluating their employee strength and redirecting funds toward AI research, cloud infrastructure, and digital expansion.Analysts say this is not just a temporary slowdown but a structural shift in the way businesses function. While these decisions may help companies stay competitive in the long run, they are creating uncertainty for workers worldwide. The message is becoming clear: adapting to new skills and technology is no longer optional, but necessary for survival in the evolving job landscape.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665







# గుజరాత్ ఇంటికి.. ఫైనల్‌కు ఢిల్లీ




వుమెన్స్ ప్రీమియర్ లీగ్ (బ్లూా 2026) సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. మంగళవారం వడోదర వేదికగా జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఢిల్లీ 7 వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. ఈ టోర్నీలోఢిల్లీ ఫైనల్ చేరడం ఇది నాలుగోసారి. గత మూడు సీజన్లలో ఆ జట్టు ఫైనల్ చేరగా.. తృటిలో టైటిల్ మిస్సైంది.రెండు సార్లు ముంబై ఇండియన్స్, మరోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజేతగా నిలిచింది. గురువారం జరిగే ఫైనల్లో మరోసారి ఆర్‌సీబీతో ఢిల్లీ క్యాపిటల్స్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ సారి ఎలాగైనా టైటిల్ అందుకోవాలనే కసితో ఢిల్లీ క్యాపిటల్స్ ఉంది.ఎలిమినేటర్ మ్యాచ్‌లో జెమీమా రోడ్రిగ్స్(23 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 41) దూకుడైన బ్యాటింగ్, చిన్నెల్లే హెన్రీ(3/35), నందని శర్మ(2/44) అసాధారణ బౌలింగ్ ప్రదర్శన ఢిల్లీకి విజయాన్ని అందించాయి.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 168 పరుగులు చేసింది. బెత్‌మూనీ(51 బంతుల్లో 6 ఫోర్లతో 62 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. జార్జియా వేర్‌హమ్(25 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 35) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఢిల్లీ బౌలర్లలో చిన్నెల్లే హెన్రీ(3/35) మూడు వికెట్లు తీయగా.. నందని శర్మ(2/44) రెండు వికెట్లు పడగొట్టింది. మిన్ను మణి(1/23) ఒక వికెట్ తీసింది. తెలుగు తేజం శ్రీచరణి(0/25) ఒక్క వికెట్ తీయలేకపోయింది.అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 15.4 ఓవర్లలో 3 వికెట్లకు 169 పరుగులు చేసి మరో 28 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని కైవసం చేసుకుంది. లిజెల్లే లీ(24 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 43), షెఫాలీ వర్మ(21 బంతుల్లో 7 ఫోర్లతో 31) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించారు. అనంతరం లారా వోల్వార్ట్(24 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 32 నాటౌట్), జెమీమా రోడిగ్స్(23 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 41) మరింత దూకుడుగా ఆడారు.మూడో వికెట్‌కు 68 పరుగులు జోడించారు. విజయానికి 9 పరుగుల దూరంలో జెమీమా ఔటవ్వగా.. మరిజన్నే కాప్(4 నాటౌట్)తో కలిసి లారా విజయలాంఛనాన్ని పూర్తి చేసింది. గుజరాత్ బౌలర్లలో జార్జియో వేర్‌హమ్(2/28) రెండు వికెట్లు తీయగా.. రాజేశ్వరి గైక్వాడ్ ఒక వికెట్ పడగొట్టింది.

# కావ్య పాపకు ఎదురుదెబ్బ.. గాయంతో ప్యాట్ కమిన్స్ ఔట్!



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలేలా ఉంది. ఇప్పటికే ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 మొత్తానికి దూరమైన ఆరెంజ్ ఆర్మీ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఐపీఎల్ 2026 ఆడటంపై కూడా సందేహాలు నెలకొన్నాయి. తాను ఐపీఎల్ 2026 ఆడే విషయంపై అనిశ్చితి నెలకొందని, అందుబాటులో ఉంటానా? లేదా? అనేది ఇప్పుడే చెప్పలేనని ప్యాట్ కమిన్స్ తెలిపాడు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ప్యాట్ కమిన్స్.. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతోనే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి దూరమయ్యానని తెలిపాడు. 'అడిలైడ్ టెస్ట్ మ్యాచ్ తర్వాత గాయం నుంచి కోలుకోవడానికి నాలుగు నుంచి 8 వారాల సమయం పడుతుందని తెలుసు.మొదట్లో చాలా బాగున్నట్లు అనిపించడంతో నాలుగు వారాల్లో రికవరీ అవుతానని భావించా. కానీ తదుపరి స్కానింగ్ తర్వాత గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి మరో రెండు వారాలు అవసరమని తేలింది. ఈ క్రమంలోనే టీ20 ప్రపంచకప్ 2026 ఆడే విషయంలో రిస్క్ తీసుకోలేదు. ఐపీఎల్ 2026 ఆడే విషయాన్ని కూడా ఇప్పుడే ఎటూ తేల్చలేను.'అని కమిన్స్ చెప్పుకొచ్చాడు.దాంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ప్యాట్ కమిన్స్.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఒకవేళ అతను ఐపీఎల్‌కు దూరమైతే హైదరాబాద్ జట్టు తదుపరి కెప్టెన్ ఎవరా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ముఖ్యంగా జట్టులో సీనియర్లు ఎవరూ లేరు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్‌కు టైటిల్ అందించిన ఇషాన్ కిషన్‌కే కెప్టెన్సీ పగ్గాలు దక్కనున్నాయి. అతనికి మించి మరో ఆప్షన్ కనబడటం లేదు.ఐపీఎల్ 2026 మినీ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ చాలా తెలివిగా వ్యవహరించింది. రూ.25.5 కోట్ల భారీ పర్స్‌తో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ.. మొత్తం 10 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. అత్యధికంగా ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌కు రూ.13 కోట్లు ఖర్చు చేసిన కావ్య మారన్.. ఆస్ట్రేలియా అనామక పేసర్ జాక్ ఎడ్వర్డ్స్‌ను రూ.3 కోట్లకు తీసుకుంది.సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసిన 10 మందిలో 9 మంది అనామక ఆటగాళ్లే కావడంతో ఆ జట్టు అభిమానులు కాస్త నిరాశకు గురయ్యారు. కానీ జట్టు బలహీనతలను అధిగమించేందుకు సన్‌రైజర్స్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న ఆటగాళ్లను అన్వేషించి కొనుగోలు చేసింది. ముఖ్యంగా బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసింది.

# బైకర్‌లో రాజశేఖర్.. యాటిట్యూడ్, డైలాగ్స్ మామూలుగా లేవుగా!



టాలీవుడ్ సీనియర్ హీరో డాక్టర్ రాజశేఖర్ వెండితెరపై కనిపించి చాలా కాలమైంది. హీరోగా సినిమాలు తగ్గించిన ఈ యాంగ్రీ యాక్టర్ ఇప్పుడు సపోర్టింగ్ రోల్స్ చేయడానికి కూడా సిద్ధమయ్యారు. ఇదివరకే నితిన్ ఎక్స్ట్రా ఆర్డినరీ సినిమాలో ఒక స్పెషల్ పాత్రలో కనిపించినప్పటికి అదేమీ అంతగా వర్కౌట్ కాలేదు. కానీ ఈసారి శర్వానంద్ బైకర్ సినిమాలో మాత్రం అసలైన పవర్ఫుల్ క్యారెక్టర్ లో కనిపించనున్నట్లు తెలుస్తోంది.ఇక తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ఒక క్రేజీ గిఫ్ట్ ఇచ్చారు. 'బైకర్' సినిమాలో రాజశేఖర్ ఒక ఇంటెన్సిటీ ఉన్న బులెట్ సునీల్ అనే రోల్ ప్లే చేస్తున్నారు. విడుదలైన గ్లింప్స్ లో ఆయన ఇంట్రో సీన్స్ డైలాగ్స్ చూస్తుంటే పక్కాగా మరో 'గరుడ వేగ' రేంజ్ ఇంపాక్ట్ ఉండబోతోందని అర్థమవుతోంది. వింటేజ్ బైక్ పక్కన రాజశేఖర్ నిలబడిన తీరు చూస్తుంటే మళ్ళీ పాత రోజులు గుర్తొస్తున్నాయి.ఈ గ్లింప్స్ లో రాజశేఖర్ చెప్పిన డైలాగ్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "ఇండియన్ రేసర్స్ డిజర్వింగ్ కాదు.. దే ఆర్ జస్ట్ లూజర్స్ అనే ఒపీనియన్ ఉంది" అని ఒకరు అడిగితే.. దానికి రాజశేఖర్ తనదైన స్టైల్ లో "ఒపీనియనే కదా.. మారుద్దాం" అని కూల్ గా సమాధానం ఇవ్వడం హైలైట్ గా నిలిచింది. ఈ ఒక్క డైలాగ్ తోనే రాజశేఖర్ క్యారెక్టర్ ఎంత కాన్ఫిడెంట్ గా ఉండబోతోందో క్లియర్ గా అర్థమవుతోంది.వర్షంలో గొడుగు పట్టుకుని ఆయన నడుచుకుంటూ వచ్చే సీన్ తోనే అతని స్టైల్ హైలెట్ గా నిలిచింది. సన్ గ్లాసెస్ పెట్టుకుని చాలా స్టైలిష్ గా కనిపిస్తున్నారు. సినిమాలో ఆయన 'బుల్లెట్ సునీల్' అనే మాజీ మోటోక్రాస్ రేసర్ పాత్రలో కనిపిస్తారని తెలుస్తోంది. 18 ఇండియన్ ఛాంపియన్‌షిప్స్, 57 సౌత్ జోన్ టైటిల్స్ గెలిచిన ఒక లెజెండరీ రేసర్ గా రాజశేఖర్ ని ఈ సినిమాలో పరిచయం చేస్తున్నారు.రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ అడ్వెంచర్ లో శర్వానంద్ కు రాజశేఖర్ ఒక మెంటార్ లాగా ఉండబోతున్నారని తెలుస్తోంది. గ్లింప్స్ లో చూసిన విజువల్స్ ఆ మోటార్ సైకిల్ సౌండ్స్ ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తాయనిపిస్తోంది. రాజశేఖర్ గెటప్ లోని ఆ డీటెయిలింగ్, ముఖ్యంగా ఆయన కళ్ళల్లోని ఆ ఇంటెన్సిటీ ఈ పాత్రకు ఒక ప్రత్యేకమైన వెయిట్ ఇచ్చాయి. అభిలాష్ రెడ్డి కంకర ఈ సినిమాను హై స్టాండర్డ్స్ లో డిజైన్ చేశారని మేకర్స్ చెబుతున్నారు.ఇక ఈ సినిమా రిలీజ్ డేట్ ను కూడా ఫిక్స్ చేశారు. ఇదే ఏడాది ఏప్రిల్ 3 'బైకర్' ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. సమ్మర్ హాలిడేస్ ను టార్గెట్ చేస్తూ వస్తున్న ఈ సినిమాలో రాజశేఖర్ కమ్ బ్యాక్ పక్కాగా ఒక ప్లస్ పాయింట్ అవ్వనుంది. శర్వానంద్ రాజశేఖర్ కాంబో లో వచ్చే ఈ రేసింగ్ డ్రామా థియేటర్లలో ఏ రేంజ్ లో స్పీడ్ చూపిస్తుందో చూడాలి.

# హిట్ మెషీన్ ఫోన్ చేస్తే గూగుల్ చేసిందంట!



వరుస బ్లాక్ బస్టర్ హిట్‌లతో టాలీవుడ్‌లో దర్శకుడిగా ప్రత్యేకతను చాటుకుంటున్నారు అనిల్ రావిపూడి. సక్సెస్‌కు మారుపేరుగా నిలిచిన ఆయన ఇప్పుడు టాలీవుడ్‌లో హిట్‌మెషీన్. టాప్ స్టార్లతో చెప్పి మరీ బ్లాక్ బస్టర్ హిట్‌లు అందించి సరికొత్త రికార్డుని సొంతం చేసుకున్నారు. గత ఏడాది విక్టరీ వెంకటేష్‌తో -సంక్రాంతికి వస్తున్నాం- అంటూ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాతో ప్రేక్షకుల్ని అలరించడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించారు. గత ఏడాది సంక్రాంతి బరిలో నిలిచిన ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా ఊహించని విధంగా రూ.300 కోట్ల పైచిలుకు వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురి చేసింది.ఇక ఈ ఏడాది సంక్రాంతికి విడుదలైన -మన శంకరవరప్రసాద్‌గారు- కూడా అదే మ్యాజిక్‌ని రిపీట్ చేసి మెగాస్టార్‌కు బ్లాక్ బస్టర్ హిట్‌ని అందించింది. వింటేజ్ చిరుని పరిచయం చేసిన తీరు, ఫ్యామిలీ ఎమోషన్స్, అంతే మోతాదులో కామెడీని పండించిన తీరుకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు.. చిరు సినిమాకు బాక్సాఫీస్ వద్ద బ్రహ్మరథం పట్టారు. దీంతో ఈ సినిమా సంక్రాంతి విన్నర్‌గా నిలవడమే కాకుండా 2026 ప్రారంభంలో అత్యధిక వసూళ్లని రాబట్టిన తొలి ప్రాంతీయ చిత్రంగా రికార్డు సొంతం చేసుకుంది.ఇదిలా ఉంటే హిట్ మెషీన్ అనిల్ రావిపూడి ఫోన్ చేస్తే గూగుల్ చేసిందంట హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించిన -సంక్రాంతకి వస్తున్నాం- సినిమాతో భాగ్యంగా తనదైన మార్కు నటనతో గోదావరి యాసతో ఆకట్టుకుని సినిమా విజయంలో తనదైన పాత్ర పోషించింది ఐశ్వర్య రాజేష్. అయితే తనకు ఈ సినిమా చేసే వరకు అనిల్ రావిపూడి ఎవరో తెలియదని చెప్పి షాక్ ఇచ్చింది. ఓ పోడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ ఐశ్వర్యా రాజేష్ చేసిన వ్యాఖ్యాలు ఇప్పుడు నెట్టింట ట్రెండ్ అవుతూ అందరిని షాక్‌కు గురి చేస్తున్నాయి.-సుడల్- సిరీస్‌లో నటిస్తున్న సమయంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి నుంచి తనకు కాల్ వచ్చిందట. -అమ్మా నేను అనిల్ రావిపూడిని డైరెక్టర్‌ని మాట్లాడుతున్నాను- అని చెప్పగానే తను ఎవరన్నది అంత వరకు తనకు తెలియకపోవడంతో అనిల్ గురించి గూగుల్ చేసిందట. తన గురించి తెలుసుకున్నాక చెప్పండి సార్ అని అడగడంతో -ఆడిషన్‌కి వస్తావా- అని అనిల్ అడిగాడట. -ఆయన ఆడిషన్ అనగనే నాకు ఒక్క నిమిషం ఏమీ అర్థం కాలేదు. ఆడిషన్ ఇవ్వడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ తెలుగు సినిమాలో ఆడిషన్ అనే సరికి కొంత కంగారు పడ్డాను.హిందీ, ఇంగ్లీష్ సినిమాలకు ఎంత పెద్ద ఆర్టిస్ట్ అయినా ఆడిషన్ ఇవ్వాల్సిందే. కానీ తెలుగు సినిమాకు ఆడిషన్ అనగానే షాక్ అయ్యాను. చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. వెంటనే ఆయనకు ఓకే చెప్పి ఆడిషన్ కోసం హైదరాబాద్ వచ్చేసి ఆయనని కలిశాను. లుక్ టెస్ట్‌తో పాటు నాతో రెండు, మూడు డైలాగ్‌లు చెప్పించారు. స్టోరీ చెప్పిన తరువాత అనిల్ గారు ఇది నేను చేయలేను. అసలు నేను చేసిన సినిమాలు మీరు చూశారా? అన్ని సాడ్‌గా ఉండే క్యారెక్టర్లే అన్నాను. దానికి ఆయన నువ్వు చేయగలవు..నువ్వు చెయ్ ఐషూ నేను పక్కనుండి చేయిస్తా అని నాతో చేయించారు..అది ఓ మ్యాజిక్‌లా జరిగి అది నాకు తెలుగులో బిగ్ బ్రేక్ ఇచ్చింది- అంటూ చెప్పుకొచ్చింది ఐశ్వర్యా రాజేష్.

# కేరళకుట్టికి మంటెత్తితే ఇంతే మరి!



అనస్వర రాజన్..ఓ కేరళకుట్టి. మలయాళ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ -రేఖా చిత్రం-తో పాపులర్ అయిన ఈ మలయాళ సోయగం -ఛాంపియన్-తో తెలుగులోనూ ఎంట్రీ ఇవ్వడం తెలిసిందే. ప్రస్తుతం -టూరిస్ట్ ఫ్యామిలీ- డైరెక్టర్ అభిషన్ జీవింత్ హీరోగా పరిచయం అవుతున్న రొమాంటిక్ లవ్ స్టోరీ -విత్ లవ్-తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరో ఇద్దరు ప్రొడ్యూసర్స్‌తో కలిసి రజనీకాంత్ కుమార్తె సౌందర్య రజనీకాంత్ ఈ మూవీని నిర్మిస్తోంది. ఇప్పటికే ప్రమోషన్స్ ప్రారంభించిన టీమ్ ఈ మూవీని ఫిబ్రవరి 6న తమిళంతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేస్తున్నారు.మలయాళ, తమిళ, తెలుగు భాషల్లో అనస్వరకు ఏర్పడిన క్రేజ్‌కు తగ్గట్టుగా ఈ మూవీ ప్రమోషన్స్‌ని టీమ్ భారీగానే ప్లాన్ చేసింది. డ్రోన్ షోతో ఫస్ట్ టైమ్ తమిళ ఇండస్ట్రీలో సరికొత్త ప్రయోషన్స్‌కు తెరలేపింది. ఇప్పటికే తమిళనాట ప్రమోషన్స్‌ని ఓ రేంజ్‌లో టీమ్ మొదలు పెట్టింది. అయితే ఓ తమిళ మీడియా చేసిన అతి కేరళ కుట్టి అనస్వరకు చిరాకు తెప్పించిందట. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల అనస్వర ఓ తమిళ పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చిందట. అయితే అందులో తను మాట్లాడిన మాటలకు మరో వాక్యాన్ని జోడించి దాన్నే హైలైట్ చేస్తూ టైటిల్ పెట్టి పబ్లిష్ చేశారట.అదే అనస్వరకు చిరాకు తెప్పించిందని తెలుస్తోంది. తన మాటలను తప్పుదోవ పట్టించే విధంగా తాను మాట్లాడిన మాటలని సదరు పత్రిక వారు వక్రీకరించారని అనస్వర మండిపడింది. సోషల్ మీడియా వేదికగా తన ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. -దీనిని రూపొందించన వారికి నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాలి. తేలికపాటి సంభాషణలు, నవ్వులతో నిండిన పూర్తి 20 నిమిషాల తమిళ ఇంటర్వ్యూను ఓపికగా కూర్చుని చూసి అందరూ నవ్వుతున్నప్పుడు సరదాగా చెప్పిన ఒకే ఒక వ్యాఖ్యాన్ని పట్టుకుని దాన్ని ఏదో తీవ్రమైన ప్రకటనగా పోర్ట్రే చేయడానికి చాలా ఓపిక కావాలి.అది జర్నలిజం కాదు. అది కేవలం కొన్ని వాఖ్యాలను ఏరుకోవడం చెప్పిన సందర్భాన్ని వక్రీకరించడం..లేని చోట ప్రతికూలతను వివాదాన్ని సృష్టించడం. ఒక జోక్‌ను అతిగా ప్రచారం చేయడం మిమ్మల్ని తెలివైన వారిగా చూపించదు. అది కేవలం మీరు ప్రచారం కోసం ఎంతగా ఉబలాటపడుతున్నారో చూపిస్తుంది- అంటూ ఫైర్ అయింది. ఇటీవల కొన్ని విమర్శలకు స్పందించకూడదని ఓ గీత గీసుకున్నాను. కానీ నా వ్యక్తిగత హననం జరుగుతున్నప్పుడు వెంటనే దానిపై స్పందించాలనుకున్నాను. అందుకే స్పందించాను- అని తెలిపింది అనస్వర.ఇదిలా ఉంటే -విత్ లవ్- తరువాత అనస్వర రాజన్ మరో క్రేజీ సీక్వెల్‌తో ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేయబోతోంది. తను నటిస్తున్న రొమాంటిక్ లవ్ డ్రామా -7/జి రెయిన్‌బో కాలనీ 2-. సెల్వరాఘవన్ డైరెక్టర్. 2004లో రవికృష్ణ, సోనియా అగర్వాల్ జంటగా నటించిన -7/జి రెయిన్‌బో కాలనీ-కి సీక్వెల్ ఇది. తమిళ, తెలుగు భాషల్లో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సినిమా సీక్వెల్ తమిళంతో పాటు తెలుగులోనూ రిలీజ్ కానుంది. ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. త్వరలో ఈ మూవీకి సంబంధించిన కీలక అప్ డేట్‌ని మేకర్స్ రిలీజ్ చేసే అవకాశం ఉందని తెలిసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM